రేషన్ లబ్ధిదారులు ఈ కేవైసీ చేసుకోవాలి

కౌటాల, జనవరి 27: రేషన్ కార్డులో పేరు కలిగిన వారు తప్పకుండా ఈ కేవైసీ చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గురుడుపేట(కౌటాల) సిబ్బంది సీఈవో రాజేశ్ సూచించారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి రేషన్ లబ్ధిదారుల యొక్క ఈ కేవైసీ చేశారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఈ కేవైసీ చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కేవైసీ చేసిన వారిలో సిబ్బంది కుమార్, నాందేవ్‌లున్నారు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

బెజ్జూర్, జనవరి 27 : పెంచికల్‌పేట మండలంలోని గుండెపల్లికి చెందిన మడె తోగయ్య శనివారం బైకుపై వెళ్తుండగా మండలంలోని కుకుడ గ్రామ సమీపంలో రోడ్డు మూలమలుపు వద్ద బైకు అదుపు తప్పి పడి పోయాడు. దీంతో తోగయ్యకు నుదిటిపై తీవ్ర గాయమైంది. గమనించిన స్థానికులు అతడిని మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి తరలించారు. అక్కడి నుంచి వైద్యుల సూచనలతో మెరుగైన చికిత్సకోసం ప్రైవేటు అంబులెన్స్‌లో కాగజ్‌నగర్‌కు తరలించారు. తోగ య్య తన సొంత బైకుపై బారెగూడ నుం చి గుండెపల్లికి వెళ్తున్న క్రమంలో కుకుడ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కౌటాల, జనవరి 27: మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లోని ముత్తంపేట ఫీడర్‌లో 11కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ఏఈ రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తంపేట ఫీడర్‌లోని ముత్తంపేట, పార్డీ, కుంబారి, శిర్సా గ్రామాలకు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుదని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

CHANGE DATE OF BIRTH

★I, DURGAM SHREYAS, S/o. Durgam Swamy, R/o. Vill: Goleti, Teh: Rebbena, State: Telangana. Change My Date of Birth from 05-05-2018 to 05-03-2018 vide affidavit 06-01-2024, Aadhar Card Birth Certificate.
NT-08585

CHANGE OF NAME

By This deed, I The undersigned **GIRI SHOBHA LATHA W/o. GIRI RAMKISHAN,** Plot No.645, Shanthi Nagar, Gayatri Township, Nirmal Dist. 504106 Telangana State, have changed my name to **GIRI SHOBHA W/o. GIRI RAMKISHAN** for all future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

సిర్పూర్: 91827 77671, 91827 77677

కోల్ ఇండియా స్థాయిలో పతకాలు సాధించాలి

● బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్



గోలేటి సీఈఆర్ క్లబ్‌లో మాట్లాడుతున్న జీఎం రవిప్రసాద్

క్రీడాకారులకు దుస్తులు అందిస్తున్న జీఎం

రెబ్బెన, జనవరి 27: సింగరేణి క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయి క్రీడల్లో రాణించి పతకాలు సాధించి బెల్లంపల్లి ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియా లోని గోలేటిటౌన్‌షిప్‌లో గల సీఈఆర్ క్లబ్‌లో శనివారం వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన క్రీడా దుస్తులను క్రీడాకారులకు అందించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ, సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న క్రీడాకారులు పతకాలు సాధించడంతో పాటు నిర్ధేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధిగమించడం కోసం కృషి చేయాలన్నారు. సింగరేణి యాజమాన్యం క్రీడాకారుల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తామని, ప్రతి ఒక్కరూ క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడలతో మానసికోల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, ఏరియా ఎస్‌వోటూజీఎం మచ్చగిరి నరేందర్, పర్సనల్ మేనేజర్ రెడ్డి మల్ల తిరుపతి, సీనీయర్ పీవో ప్రశాంత్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ మురహరిరావు, జనరల్ కెప్టెన్ చంద్రకుమార్ పలువురు ఉన్నారు.

నేరాల నియంత్రణకు కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటరమణ

ఆసిఫాబాద్,జనవరి27: నేరాల నియంత్రణకు కృషి చేయాలని డీఎస్పీ వెంకట రమణ అన్నారు. శనివారం తన కార్యాలయంలో డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులను విలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. నేరాలను నియంత్రించేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. చట్టవ్యతిరేకమైన కార్యాకలపాలపై నిఘా ఉంచాలన్నారు. పోలీస్ స్టేషన్ల వారిగా కేసుల వివరాలను డీఎస్పీ తెలుసుకున్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

● అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

ఆసిఫాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

ఆసిఫాబాద్, జనవరి 27: జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రంథాలయ సంస్థ 2024-25 వార్షిక బడ్జెట్ రూపకల్పనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి అధికారులు కృషి చేయాలన్నారు. పాఠకుల కోరిన పత్రికలు, పుస్తకాలు, పోటీ పరీక్షలకు సిద్ధమతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీల నుంచి వచ్చే సెస్సులో గ్రంథాలయానికి సంబంధించిన సెస్సు సమర్పించాలని సూచించారు.గ్రంథాలయాల నిర్వహణ, జీతభత్యాలు, పారిశుధ్యం, విద్యుత్ చార్జీలు, పుస్తకాలు, దినపత్రికల కొనుగోలు, చెల్లింపులపై వాస్తవిక బడ్జెట్ రూ పొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి మునీశ్వరరావు, జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని పున:ప్రారంభించాలి

సిర్పూర్(టీ), జనవరి 27 : మండలకేంద్రంలోని మండల గ్రంథాలయ కార్యాలయాన్ని పున:ప్రారంభించాలని కోరుతూ మండలంలోని గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు శనివారం తహసిల్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయం శిథిలావస్థకు చేరి, కూలిపోవడంతో మూడేళ్ల నుంచి పాఠకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రంథాలయానికి పక్కా భవనం కేటాయించి, త్వరగా ప్రారంభించాలని పాఠకులు కోరుతున్నారు.

రేపు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

ఆసిఫాబాద్, జనవరి27: జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో 29న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో రత్నమాల శనివారం ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం11 గం టలకు సంబంధిత శాఖల అధికారులు నివేదికలతో హాజరు కావాలని సూచించారు. సభ్యులు సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

రైతు సమస్యల పరిష్కారానికి కృషి

రెబ్బెన, జనవరి 27: మండలంలోని తుంగెడ గ్రామంలోని పలువురు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు రైతులకు హామీనిచ్చారు. మండలంలోని తుంగెడ గ్రామానికి వెళ్లి రైతుల భూములు, పట్టాపాస్ పుస్తకాలు పరిశీలించిన అనంతరం మాట్లాడారు. 1994 సంవత్సరంలో అప్పటి సర్కారు పేదలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సుమారు 200 ఎకరాల భూములకు పట్టా పాస్ పుస్తకాలు అందిస్తామన్నారు. పట్టాలు పొందిన రైతులు వ్యవసాయం చేయడానికి ఇబ్బందులు ప డుతున్నారని వారి సమస్యలు ప్ర భుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చుస్తానన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లావుడ్య రమేశ్, మాజీ సర్పంచ్ గంటుమేర, స్థానిక నాయకులు పూదరి హరీశ్, దుర్గం మహేశ్, డోంగ్రీ తిరుపతి, డాక్టర్ మల్లయ్య, మోర్లే తులసీరాం, బామిని మహేశ్ పలువురు ఉన్నారు.

కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం

గోలేటిలో టీబీజీకేఎస్ జెండా ఆవిష్కరిస్తున్న మల్రాజు శ్రీనివాసరావు

రెబ్బెన, జనవరి 27: సింగరేణి కార్మికుల సమస్యలపై టీబీజీకేఎస్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని బెల్లంపల్లి ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియా లోని వివిధ గనులు, డిపార్టుమెంట్ లలో టీబీజీకేఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోలేటిటౌన్‌షిప్, గోలేటి సీహెచ్‌పీ లలో ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, ఖైర్‌గూడ ఓసీపీ లో ఫిట్ కార్యదర్శి కార్నాథం వెంకటేశ్, ఏరియా అసుపత్రి లో కేంద్ర కమిటి నాయకుడు గెల్లి రాయలింగు, ఏరియా వర్క్‌షాప్ లో ఫిట్ కార్యదర్శి రా జేశం, మాదారం కార్యాలయం వద్ద సివిల్ ఫిట్ కార్యదర్శి గుజ్జ రమేశ్ లు టీబీజీకేఎస్ జెండాలు అవిష్కరించారు. టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకుడు ధారవత్ మంగిలాల్, ఏరియా నాయకులు గజ్జెల్లి చంద్రశేఖర్, మాంతు సమ్మయ్య, సంపత్, గెల్లి రాయలింగు, వెంకటేశ్, రవీందర్, మాజీ ఉపాధ్యక్షుడు సదాశివ్, నాయకులు మెరుగు రమేశ్, సత్యనారాయణ, కైత స్వామి, ఓరం కిరణ్, శ్రీనివాస్, మురళీకృష్ణ, రమేశ్, వరలక్ష్మి, భాగ్యలక్ష్మి, అనురాధ, సాలిగమ రవి ఉన్నారు.

క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

ఆసిఫాబాద్, జనవరి27: క్రీడాకారులు మంచి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో రాణించాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 4 వరకు జార్ఖండ్ రాష్ట్రం లోని రాంచీలో జరిగే జాతీయస్థాయి ఖో-ఖో పోటీలకు వెళ్తున్న క్రీడాకారులకు శనివారం ట్రాక్ సూట్, కిట్‌ను గిరిజన సంక్షేమశాఖ డీడీ రమాదేవితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా నుంచి జాతీయ స్థాయికి ఎంపికవడం గొప్పవిషయమని జాతీయ స్థాయిలో క్రీడాకారులు సత్తాచాటాలని అకాక్షించారు. జి అనంతరం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాలల క్రీడల సమైక్య ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, గిరిజన శాఖ జిల్లా క్రీడల అధికారి మీనారెడ్డి, ఎసీఎంవో ఉద్దవ్, జీసీడీవో శకుంతల, ఏటీడీవో క్షేత్రయ్య, క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు పూర్ణచందర్,పీడీ మదుసూధన్, ఖో ఖోశిక్షకుడు తిరుమల్,తదితరులున్నారు.

ఎంపికైన జట్టుతో జిల్లా విద్యాధికారి అశోక్, సిబ్బంది

అందరి భాగస్వామ్యంతోనే అభివృద్ధి

● జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్ టౌన్: సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్ టౌన్ , జనవరి 27: అందరి భాగస్వామ్యంతోనే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా ఇన్‌చార్జి జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శనివారం కాగజ్‌నగర్ ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరై మాట్లాడారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటామన్నారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్లాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరిస్తేనే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించారని ఇదే స్ఫూర్తితో మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయాశాఖల అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. త్వరలో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియనుండడంతో సర్పంచ్‌లను శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ స్వదేశ్ శర్మ, ఎంపీవో గౌరీశంకర్, ఆర్ఐ ఖాలిక్, మండల వ్యవసాయాధికారి జి. రామకృష్ణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఆయాశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రిషియన్ డే

ఆసిఫాబాద్,జనవరి27 : జిల్లా కేంద్రంలో శనివారం ఎలక్ట్రిషియన్ డే సందర్భంగా ఆ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మొయినోద్దీన్ మాట్లాడుతూ అందరూ ఐక్యమత్యంతో ఉండి అసోషియేషన్ బలోపేతానికి కృషి చేస్తూ ముందుకు సాగాలని కోరారు. ప్రతి సంవత్సరం అల్వ ఎడిసన్ బల్బ్ కనిపెట్టిన రోజును ఎలక్ట్రిషియన్ డే గా నిర్వహించుకుంటన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు గంగన్న ఉపాధ్యక్షుడు కాలు, సభ్యులు సురేశ్, మహ్మద్, సాయి, పవన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టులు భర్తీ చేయాలి

రెబ్బెన, జనవరి 27: జిల్లాలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకులు కస్తూరి రవికుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రకటించి భర్తీ చేయాలని కోరారు.

నో బ్యాగ్ డే

రెబ్బెన, జనవరి 27: మండలంలోని రేకులగూడ ప్రభుత్వ పాఠశాలలో శనివారం నో బ్యాగ్ డే నిర్వహించామని ప్రధానోపాధ్యాయుడు మహేశ్ తెలిపారు. విద్యాశాల అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం ప్రతి నాలుగో శనివారం పాఠశాలలో నో బ్యాగ్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగా శనివారం స్థానిక పరిసరాల పట్ల అవగాహన పెంచడం కోసం ఫీల్డ్ విజిట్ కు వెళ్లి వెదురుతో తయారు చేసే కళాకృతులు పరిశీలించినట్లు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

దహెగాం, జనవరి 27 : మండలంలోని కోత్మీర్ గ్రామానికి చెందిన పిల్లల మహేందర్ అదృశ్యమైనట్లు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు.ఆయన తెలిపిన ప్రకారం.. మహేందర్ గత 20 రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడని కుటుంబసభ్యులు బంధువుల ఇండ్లతో పాటు వివిధ ప్రాంతాల్లో వెతికినా ఆచుకీ లభించకపోవడంతో అతని భార్య పిల్లల అనసూర్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పరివర్తనలో మార్పురావాలి

● న్యాయమూర్తి యువరాజ్

జిల్లా కేంద్రంలోని స్పెషల్‌సబ్ జైల్‌లో భోజనాన్ని పరిశీలిస్తున్న న్యాయమూర్తి

ఆసిఫాబాద్, జవవరి27: తెలిసి తెలియక చేసిన తప్పులకు జైలు జీవితం గడుపుతున్న వారి పరివర్తనలో మార్పురావాలని న్యాయమూర్తి, జిల్లా లీగల్‌సెల్ కార్యదర్శి యువరాజ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్పెషల్ సబ్‌జైల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జైలు వార్డులతో పాటు వంట గదిని వంటలను పరిశీలించారు.అనంతరం ఖైదీల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సేవలను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ అంజనీదేవి, న్యాయవాదులు అమల్‌పాల్ కౌర్, చరణ్‌తేజ, ధీరజ్ బౌమిక్, ఆకాశ్, సూపరింటెండెంట్ ప్రేమ్‌కుమార్, వాలంటరీ జయరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీల తనిఖీ

రికార్డులు తనిఖీస్తున్న ఎంపీడీవో శివకుమార్

వాంకిడి, జనవరి7: మండలంలోని దొడ్డిగూడ, చిచ్చుపల్లి గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల రికార్డులను శనివారం ఎంపీడీవో శివకుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి పన్నులను ఈ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పం చాయతీ కార్యదర్శులు వసూలు చేయాలని సూచించారు. హరితహారం కార్యక్రమానికిగాను నర్సరీల్లో విత్తనాలు నాటించి మొక్కలు పెంచాలన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.అదే విధంగా ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు ఇంటిపన్నులు సకాలంలో చెల్లించి, గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

దుప్పి మాంసం పట్టివేత

సిర్పూర్(టీ), జనవరి 27 : సిర్పూర్(టీ) అటవీ రేంజ్ పరిధిలోని రైల్వేస్టేషన్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ముగ్గురు వ్యక్తులు దుప్పి మాంసాన్ని తరలిస్తుండగా అటవీ శాఖ అధికారులు పట్టుకున్నట్లు సమాచారం. అటవీ ప్రాంతం నుంచి ముగ్గురు వ్యక్తులు దుప్పి మాంసాన్ని తీసుకువస్తుండగా వారిని పట్టుకుని విచారణ చేస్తున్నట్లు తెలిసింది. ఈ విషయంపై ఎఫ్ఆర్వో పూర్ణచందర్‌ను సంప్రదించగా దుప్పి వేటగాళ్ల చేతిలో మృతి చెందిందని నిర్ధారించారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, జనవరి 27: కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగు గ్రామంలో నిర్వహించిన గోల్డెన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లు శనివారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో విజేతగా నిలిచిన టీం కు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు లెండుగురే శ్యామ్‌రావు, పార్టీ కార్య నిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, కప్‌తోపాటు నగదును అందజేశారు. మొదటి ప్రైజ్ మని విన్నర్‌కురూ. 30వేలు అర్షద్ హుస్సేన్, రెండో ప్రైజ్ మని విన్నర్‌కు రూ.15000 వేలు లెండుగురే శ్యామ్ రావు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు రహేమాన్, ఇక్బాల్, లెండుగురే గోపి, అడే రాజు, పులజలే మారుతి, ఎల్లందుల ప్రణయ్, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

అటవీ సంరక్షణపై అవగాహన

వాంకిడి, జనవరి 27: అడవుల రక్షణపై బండకాసాలో శనివారం డీఆర్వో సరోజరాణి ప్రజలకు అవగాహన కల్పించారు. అడవుల్లో సంచరించే మూగ జీవాలను వేటాడి చంపినా, విద్యుత్ తీగల ఉచ్చులను వేసినా, కొత్త గా పోడు నరికినా, జంతువులను వేటాడినా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలను హెచ్చరించారు.అలాగే వన్య ప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత అని, అడవుల అభివృద్ధిలో వన్య ప్రాణుల మనుగడ చాలా ప్రా ముఖ్యతను సంతరించుటుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవ్‌రావు, ఏఈవో వెంకటేశ్, గ్రామపటేల్ బాపూజీ, ప్ర జలు తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా కుస్తీ పోటీలు

కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

లింగాపూర్, జనవరి 27 : మండల కేంద్రంలో జగదాంబాదేవి జాతర సందర్భంగా శనివారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ కుస్తీ పోటీల్లో మల్లయోధుల క్రీడ హోరాహోరీగా సాగింది. ప్రజలు, మహారాష్ట్ర నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

కుమ్రం భీం పోరాటం స్ఫూర్తిదాయకం

కెరమెరి, జనవరి 27: ఆదివాసీ పోరాట వీరుడు కుమ్రం భీం పోరాటం స్ఫూర్తిదాయకమని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని జోడేఘాట్ గ్రామాన్ని సందర్శించి కుమ్రం భీం సమాధి, విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కుల సాధన కోసం పోరాడి అమరుడైన భీం సాహసం అందిరికీ ఆదర్శప్రాయమన్నారు. అనంతరం కుమ్రం భీం స్మారక మ్యూజియాన్ని సందర్శించి ఆదివాసుల సంస్కృతి, ఆచార వ్యవహారాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు హేమాజీ, ధర్మనాయక్, తిరుపతి, మండలాధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్రం భీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

కౌటాల: రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై మధుకర్

కౌటాల, జనవరి 27: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కౌటాల ఎస్సై మధుకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ ఉపయోగం, సీటు బెల్టుతో కలిగే ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. రోడ్డుపై వెళ్లే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, బైక్‌పై వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు కలిగే ప్రాణనష్టం, గాయాల గురించి వివరంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలకిషన్ రావు, బీజేపీ జిల్లా కా ర్యదర్శి రాజేందర్ గౌడ్, అధ్యాపకులు ఉన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

రెబ్బెన, జనవరి 27: విద్యార్థులు విద్యార్థి దశలోనే అన్ని రంగాల్లో రాణించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని తుంగెడలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరీయల్ సర్వీస్ సోసైటి ఆధ్వర్యంలో శనివారం పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత, ఉప ప్రధానోపాధ్యాయుడు వినయ్‌కుమార్, సర్పంచ్ పెంటయ్య, బీఆర్ఎస్ నాయకుడు జుమ్మిడి అనందరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు క్రిష్ణకుమారి, జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ సోల్లు లక్ష్మి, మండలాధ్యక్షుడు గోలెం తిరుపతి, దళిత మోర్చ మండలాధ్యక్షుడు నందకిషోర్, నాయకులు హరీశ్, రాంబాబు పలువురు ఉన్నారు.